క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో లైలతుల్ ఖదర్

యడ్లపాడు: రంజాన్ మాసంలో అంత్యంత పవిత్రమైన..అధిక పుణ్య ఫలాలను ప్రసాదించే లైలతుల్ ఖదర్ (బడీరాత్)ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని అన్ని మసీదుల్లోనూ శనివారం రాత్రి ముస్లిం పెద్దలు, యువకులు, పిల్లలతో సందడి నెలకొంది. రంజాన్ పవిత్రమాసం ముగింపు చివరి రెండు రోజుల్లో నిర్వహించుకునే బడీరాత్ కార్యక్రమం జిల్లాలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇషా నమాజ్ అనంతరం ప్రత్యేకంగా ఆహ్వానించిన ధార్మిక వక్తలు హాజరయ్యారు. పవిత్ర ఖురాన్ ప్రత్యేకత, అల్లాహ్ ఆదేశాలు, మానవాళి పాటించాల్సిన విధి విధానాలను గురించి తెలియజేశారు. లైలతుల్ ఖదర్ రాత్రి పవిత్రత, విశిష్టత గురించి వివరించారు. రాత్రంతా జాగారం చేసి తెల్లవారు జామున ఆయా మసీదుల్లోనే ఉపవాస దీక్షధారులకు సహెరీ భోజనం ఏర్పాటు చేసి, రోజా చేపట్టారు.

మాస శివరాత్రి వేడుకలు

రొంపిచర్ల: మండలంలోని శివాలయాల్లో ఆదివారం మాస శివరాత్రి వేడుకలు నిర్వహించారు. విప్పర్ల గ్రామంలోని గంగాపార్వతీ సమేత వల్లభేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి పంచామృత సహిత మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు చేశారు. అలాగే శనివారం రాత్రి శని త్రయోదశి పురస్కరించుకొని నందీశ్వర సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆయా ఆలయాల ప్రధాన అర్చకులు పూజ, అభిషేకం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో మూల విరాట్‌లను భక్తులు దర్శించుకున్నారు.

పేదల అభివృద్ధి వైఎస్సార్ సీపీ లక్ష్యం

బొల్లాపల్లి : మండలంలోని పేరూరుపాడు గ్రామంలో ముస్లిం సోదరుల పిలుపు మేరకు వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బొల్లా గిరిబాబు ఇఫ్తార్ విందుకు ఆదివారం హాజరయ్యారు. రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైందన్నారు. విందులో ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం వడ్డెంగుంట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి, కరపత్రాలు అందజేశారు. వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు ముంద్రు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మరోసారి వినుకొండలో ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడని గెలిపించుకోవాలని అభ్యర్థించారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికైతే సంక్షేమం వర్థిల్లుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుతో సోదరభావం

- ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి
- వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు
- పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు



దువా చేస్తున్న ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి

చిలకలూరిపేట: దైవం పట్ల భక్తి విశ్వాసాలు.. మత సామరస్యం, సోదర భావం, ప్రజల మధ్య ఆత్మీయత ఇఫ్తార్ విందుల ద్వారా పెంపొందుతాయని ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఎంఎస్ గార్డెన్స్ ముస్లిం షాదీ ఖానాలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఆదివారం ఏర్పాటు చేశారు. సాంప్రదాయబద్ధంగా మత పెద్దలతో కలిసి, దీక్ష విరమణ చేశారు. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మగ్‌రీబ్ నమాజ్ పఠించి దువా చేశారు. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదన్నారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో దైవ చింతనలో నియమబద్ధ జీవితం గడపడం వల్ల చక్కని క్రమశిక్షణ, ఓర్పు అలవడతాయని చెప్పారు. కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ ఎంతో కఠినతరమైన ఉపవాస దీక్షలు చేపట్టిన వారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రంజాన్ మాసంలో అందరికి మేలు జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, షేక్ ఆదాం వలి, షేక్ మస్తాన్‌వలి, షేక్ యూసుఫ్‌అలీ, సాపా సైదావలి, నాగుల్ మీరా, నాయకులు సయ్యద్ బషీర్ మేస్త్రి, షేక్ అల్లీమియా, షేక్ దరియావలి, మౌలానా మొహమ్మద్ అబ్బాస్‌ఖాన్, ముఫ్తి అనస్‌ఖాన్, ఎంపీపీ దేవినేని శంకరరావు, జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, మండల అధ్యక్షుడు గుత్తా యాములయ్య, గంటా శంకర్, మద్దూరి కోటిరెడ్డి పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి


ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని సత్కరిస్తున్న బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

నరసరావుపేట ఈస్ట్: రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాతూరు శివాలయంలో ఆదివారం వాగ్దేవి స్మార్త పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అహోరాత్ర రుద్ర పారాయణం కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. పేద బ్రాహ్మణుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పురోహితులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. నియోజకవర్గంలో 50మంది బ్రాహ్మణ కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని, ఇంకా ఇవ్వాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి స్మార్త పురోహిత సంఘం రూపొందించిన క్రోధి నామ నూతన తెలుగు సంవత్సర పంచాంగాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు మేళ్ల చెర్వు కుమార్‌శర్మ, వ్యవస్థాపకులు రంగావఝులు సుబ్రమణ్యశాస్త్రి, బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ముత్తనపల్లి శివరామకృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని కార్మికుల నిరసన

నాదెండ్ల: యాజమాన్యం వేతనాలు ఇవ్వకపోవడంతో కంపెనీ గేటుకు తాళాలు వేసి కార్మికులు ఆదివారం ఆందోళనకు దిగారు. గణపవరం గ్రామం రాజీవ్‌గాంధీ కాలనీ సమీపంలో రాధాకృష్ణ కాటన్ మిల్లును విజయవాడకు చెందిన శ్రీ వాసుదేవ ఎలక్ట్రికల్స్ యాజమాన్యం అద్దెకు తీసుకుంది. యాజమాన్యం ముంబైకు చెందిన ఒక కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీఎల్ స్మార్ట్ మీటర్స్ సరఫరా చేసేందుకు కాంట్రాక్ట్ కుదుర్చుకున్నారు. వస్తువులను అసెంబ్లింగ్ చేసి బాక్సుల్లో ప్యాకింగ్ చేసినందుకు యాజమాన్యం ఇక్కడి కార్మికులకు రూ.60లు కూలీ కింద ఇస్తోంది. కార్మికులకు చెల్లించాల్సిన బకాయి రూ.1,53,300 చెల్లించాలని పలుమార్లు కంపెనీ నిర్వాహకుడు జె.శ్రీనాథ్‌ను ప్రశ్నించగా దాటవేస్తూ వచ్చారు. రెండు నెలలైనా బకాయి సొమ్ము చెల్లించకపోవటంతో కార్మికులు కంపెనీ గేటుకు తాళం వేసి, నిరసనకు దిగారు. కంపెనీలోకి వెళ్లాల్సిన ముడి సరుకు లారీలను అడ్డుకున్నారు. దీంతో కంపెనీ నిర్వాహకుడు శ్రీనాథ్ స్పందిస్తూ.. ముంబై కంపెనీ నుంచి తమకు బకాయిలు రావాల్సి ఉందని, వచ్చిన వెంటనే చెల్లిస్తామని చెప్పారు. అనంతరం విక్రాన్ కంపెనీ ప్రతినిధులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యాజమాన్యానికి, కార్మికులకు చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

హర్యాన మద్యం పట్టివేత

నరసరావుపేట టౌన్: అక్రమంగా మద్యం కలిగి ఉన్న కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.60 వేలు విలువైన 42 హర్యాన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి ఆదివారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు మోర్ సెంటరులో దాడులు నిర్వహించి, అక్రమంగా మద్యం కలిగి ఉన్న నూకల రామిరెడ్డి, మౌలాలి, ప్రకాష్, మహేష్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి 42 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచామని చెప్పారు. అలాగే నకరికల్లు గ్రామంలో దాడులు నిర్వహించి, అక్రమంగా మద్యం కలిగి ఉన్న బి. వెంకట రమణను అరెస్ట్ చేసి, అతని నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ నయనతార తెలిపారు.

చాత్తాద శ్రీవైష్ణవుల సమస్యల పరిష్కారానికి కృషి

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా పరిధిలోని చాత్తాద శ్రీవైష్ణవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చాత్తాద శ్రీవైష్ణవ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ చలమయ్య పేర్కొన్నారు. పాతూరులోని సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే జిల్లా పర్యటన నిర్వహించి, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బెల్లంకొండ రంగారావు, ప్రసాదు, టి.కాంతారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా వైఎస్సార్ సీపీ


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఆర్యవైశ్య నాయకులు

నరసరావుపేట రూరల్: టీడీపీ నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయయని ఆర్యవైశ్య నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్‌బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తూరి కిషోర్‌బాబు, వైఎస్సార్ సీపీ వాణిజ్యం విభాగం రాష్ట్ర కార్యదర్శి దివ్వెల రామకృష్ణ, నిడమానూరి సురేంద్ర, చిన్ని శ్రీనివాసరావు, మాజేటి సాంబశివరావు, ప్రమల్లిక సత్యం, అడ్డగిరి ద్వారక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు సమస్య వస్తే శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పరిష్కరించుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి మీద నమ్మకంతో అసత్యాలు చెప్పరనే ఉద్దేశంతో ఆలయంలో పరిష్కారాలు చేస్తారని చెప్పారు. పట్టణంలోని ఆర్యవైశ్యులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో న్యాయం జరిగిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, అర్హులకు ప్రభుత్వ పథకాలు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో తొమ్మిది ఆలయాల నిర్మాణం జరుగుతున్నట్లు చెప్పారు. చాంబర్ ఆఫ్ కామర్స్ మీద టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. సభ్యులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా వారికి వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వ్యాపారులకు చాంబరు అండగా నిలిచిందన్నారు. వీటిలో ఎక్కడా ఎలాంటి అవినీతి లేదని స్పష్టం చేశారు. ఆర్యవైశ్యుల్లో ఉన్న ఐక్యతను దెబ్బతీసేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రలను ఆర్యవైశ్యులు, వ్యాపారులు గమనించాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు


ప్రచార కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కావటి

చిలకలూరిపేట: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగించారని.. అవి అలాగే కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులో పార్టీ శ్రేణులతో కలసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పార్టీ వార్డు ఇన్‌చార్జి తాళ్ల అంజిరెడ్డితో కలసి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గడపగడపకూ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, వార్డు అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, నాయకులు సాంబశివరావు, వలి, యార్డు డైరెక్టర్ సత్యనారాయణ, రామిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పేరిరెడ్డి, లక్ష్మారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, నాదెండ్ల జెడ్పీటీసీ సభ్యుడు మస్తాన్‌రావు, నాగరాజు పాల్గొన్నారు.

ముస్లిం పక్షపాతి సీఎం వైఎస్ జగన్

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం పక్షపాతి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఎంఎస్ గార్డెన్స్ ముస్లిం షాదీ ఖానాలో ముస్లిం మైనార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లతో వారి అభ్యున్నతికి మహానేత వైఎస్సార్ బాటలు వేశారని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ అల్లీమియా, నాయకులు సయ్యద్ బషీర్ మేస్త్రి, సయ్యద్ బడే, వేటపాలెం సుభాని, గులామ్ రసూల్, మౌలానా మొహమ్మద్ అబ్బాస్‌ఖాన్, ముఫ్తి అనస్‌ఖాన్, షేక్ సుభాని పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

యడ్లపాడు: తమ కుటుంబ పెద్దల నుంచి రక్షణ కల్పించాలంటూ ఓ ప్రేమ జంట పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు.. యడ్లపాడు మండలం సొలస గ్రామానికి వేర్వేరు కులాలకు చెందిన యువతి, యువకుడు ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో గత నెల 29న ఇద్దరూ పెద్దలకు తెలియకుండా ఊరు విడిచి వెళ్లారు. దీంతో యువతి తల్లి తన కుమార్తె కనిపించడం లేదని ఈ నెల 2న పోలీసులు ఫిర్యాదు చేసింది. కులాంతర వివాహం చేసుకున్న ప్రేమికుల జంట ఆదివారం నేరుగా యడ్లపాడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి రక్షణ కోరారు. తామిద్దరం మేజర్లమని, ఇద్దరి ఇష్ట ప్రకారంగానే పెళ్లి చేసుకున్నామని..తమ కుటుంబ సభ్యులనుంచి ఇబ్బందులు రాకుండా రక్షణ కల్పించాలని ఎస్ఐ జి.శామ్యూల్ రాజీవ్‌కుమార్‌ను కోరారు. దీంతో పోలీసులు యువతి తల్లిని పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. తాము కలిసి జీవించాలని నిర్ణయించుకున్నట్లు ప్రేమ జంట స్పష్టం చేసింది.